
వనపర్తి :అంకూరు గ్రామంలో వినాయకునికి పూజలు


పాన్‌గల్ పెద్దమ్మ గుడి వినాయకుని వద్ద భక్తుల పూజలు


వీపనగండ్లలో ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో అఖండభజన


వనపర్తి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పూజలందుకుంటున్న విఘ్నేశ్వరుడు

జిల్లాలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం మండలకేంద్రాలు, గ్రామాల్లో లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలు మండపాల నుంచి గణనాథులను నిమజ్జనానికి తరలించారు. కాగా మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు అలరించాయి. - సాక్షి నెట్‌వర్క్

క్లుప్తంగా

ఎన్నికలు ఎప్పడొచ్చినా సిద్ధంగా ఉండాలి

చిన్నంబావి: ఎన్నికలెప్పుడొచ్చినా కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌లో వచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో తీర్మానం చేసి ఎన్నికలకు వెల్తుందని దీనిని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీసీలకు పూర్తిగా అన్యాయం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలకు ఆరు గ్యారెంటీలను అందించి ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో ప్రతి కార్యకర్త శ్రమించాలి



వనపర్తి రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్త శ్రమించాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ సూచించారు. ఆదివారం శ్రీ రంగాపురంలో మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌నాయుడు అధ్యక్షతన శక్తి కేంద్ర ఇంచార్జిల మండల కార్యవర్గ సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎన్నికలు త్వరలో ప్రారంభం కానున్నందున ప్రతి గ్రామంలోని ప్రతివార్డులో బీజేపీ కార్యకర్తలు పోటీచేయడానికి సిద్ధం కావాలని ఆయన అన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుదాం

వీపనగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు ముంతమల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఐటీపీ చౌరస్తాలో కేక్‌లు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వంగూరు నారాయణరెడ్డి, మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు ఎత్తం బాలస్వామి, ఎర్ర వెంకటయ్య, రామచంద్రయ్య, ఎండీ షమీ, రాంచందర్, బిచ్చన్న పాల్గొన్నారు.

యూనిఫామ్ అందజేత



వనపర్తి రూరల్: మండలంలోని చందాపురం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారికి ఆదివారం దాత మాజీ సర్పంచ్ బాలస్వామి యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిరోజూ దుమ్ము, ధూళితో పోరాడు తూ ప్రజల ఆరోగ్యం కాపాడుతున్న వారికి యూనిఫాంలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి

అమరచింత: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ముందుకెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని కిష్టంపల్లిలో మండలస్థాయి బీజేపీ బూత్‌లెవల్ కమిటీలతో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఉన్న ఐదు ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకునేలా కార్యాచరణతో ముందుకెళ్లాలని సూచించారు. అత్యధికంగా సర్పంచ్‌ల స్థానాలను గెలుచుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులుగా చేసే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు మంగలావణ్య, మల్లారెడ్డి, వినోద్, భరత్, శ్రీను, భీమిరెడ్డి, భీంషేన్ పాల్గొన్నారు.

పశు వైద్యం.. కడు ధైన్యం

- శిథిలావస్థకు చేరిన భవనాలు
- సిబ్బంది లేక ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు


శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనం

చిన్నంబావి: రైతులకు పాడి, పంట రెండు కళ్లలాంటివి. వ్యవసాయంలో చేదోడు వాదోడుగా ఉండే పశువులను కంటికి రెప్పలా కాపాడుకుంటారు. రైతులు ప్రాణం కన్న ఎక్కువగా ఆశలు పెట్టుకుని కన్న కొడుకులా సాదుకునే పాడి పశువులకు రోగం వస్తే చికిత్స చేసే దిక్కు లేదు. రూ.వేలతో కొనుగోలు చేసిన పశువులకు సరైనా వైద్యం అందక మృత్యు వాత పడుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలి పశువు లు మృతి చెందుతున్న పట్టించుకునే పరిస్థితి లేదు. మండలంలోని వివిధ గ్రామాల్లో పశువైద్యం, పశువుల పరిస్థితి, అధ్వానంగా మారుతోంది. ఏటా వర్షాల సమయంలో పశువులు, గొర్రెలు, మేకలు, ఇతర జంతువులు వ్యాధుల బారిన పడుతున్నాయి. పశువులకు జబ్బులు చేసినప్పుడు సిబ్బంది లేక వైద్యం అందడం లేదు.

భవనాలు శిథిలావస్థకు

మండలంలో ఉన్న రెండు పశువైద్యశాల భవనాలు పూర్తిగా శిథిలమయ్యాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియదు. మండలలోని పెద్దగడ, వెలగొండ గ్రామాల్లో పశువైద్యకేంద్రాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. పెద్దదగడ గ్రామంలోని పశువైద్యశాల భవనం మరి దారుణంగా ఉంది. పై పెచ్చులు ఎప్పుడు కూలి మీద పడిపోతాయోనని సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో కేవలం ఒక్క కొప్పునూరు గ్రామంలో కొంతమేర భవనం మంచిగా ఉండటంతో అక్కడి రైతులకు కొంత ఉపశమనంగా ఉంది. ఇక మిగతా గ్రామాల్లో అయితే రోడ్డు మీదే వైద్యం అందిచాల్సిన పరిస్థితి.

సిబ్బంది లేక ఇబ్బంది..

మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం పెద్దదగడ, వెలగొండ, కొప్పునూరు గ్రామాల్లో మాత్రమే పశువైద్యశాలకు సిబ్బంది అందుబాటులో ఉంటారు. మిగతా గ్రామాల ప్రజలు ఆయా పశువైద్య శాలలకు చేరుకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో కేవలం వెలగొండ గ్రామంలోని పశువైద్యశాలకు మాత్రమే పూర్తిస్థాయిలో డాక్టర్ అందుబాటులో ఉండటంతో మండలంలోని పాడి రైతుల గోస అంత ఇంత కాదు. కేవలం మండలం మొత్తం మీద ఒక డాక్టర్ ఒక సబార్డినేట్, ఇద్దరు సిబ్బందితో పాటు గోపాల మిత్రలతో వైద్యం అందిస్తున్నారు. పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి రైతులను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

సిబ్బంది లేక ఇబ్బంది

కొప్పునూరు గ్రామంలో పేరుకు మాత్రమే పశువైద్యశాల ఉంది. దాంట్లో సరైన సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నా రు. కేవలం ఒక్క సిబ్బందితో మాత్రమే వై ద్యం అందిస్తున్నారు. గ్రామంలోని రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

–కత్తి జానీ, కొప్పునూరు గ్రామం

కొత్త భవనం నిర్మించండి



చాలాఏళ్ల క్రితం నిర్మించిన పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. భవనం లోపలికి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి. సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. కొత్త భవనం నిర్మించాలి

–శేఖర్‌గౌడ్, పెద్దగడ గ్రామం

'సంచార జాతులు.. మట్టిలో మాణిక్యాలు'


మట్లాడుతున్న దాసర్ల భూమయ్య

ఖిల్లాఘనపురం: సనాతన ధర్మం, దేశ చరిత్రను నలుదిశల చాటేలా ఆలయాలు, కట్టడాలు నిర్మించినవారు వడ్డెరులని.. స్వాతంత్ర్య సమరంలో బ్రిటీషులకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన దేశ భక్తులు సంచార జాతులని వడ్డెర, సంచార జాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు దాసర్ల భూమయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఓర్పు యాదయ్య అధ్యక్షతన 74వ వడ్డెర, విముక్త జాతుల దినోత్సవం నిర్వహించగా.. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంచార, అర్థ సంచార విముక్త సమాజంలో వడ్డెరులు, సంచార జాతుల వారు మట్టిలో మాణిక్యాలని కొనియాడారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి గ్రామ గ్రామన తిరిగి కళలకు మనుగడ కల్పిస్తూ ఆచారాలకు రూపమిచ్చారని చెప్పారు. స్వాతంత్ర్యం 1947, ఆగష్టు 15న వస్తే.. తమ జాతులకు 1952, ఆగష్టు 31న వచ్చిందని, అదేరోజు తెల్లవారుజామున తీసుకొచ్చిన క్రిమినల్ ట్రైబ్స్ యాక్టు నుంచి విముక్తి కలిగినట్లు చెప్పారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు దాసర్ల శ్రీరాములు, మల్లేష్, తిరుపతి, బీచుపల్లి, నాగరాజు, వెంకటేష్, కురుమయ్య, ముద్దంగుల కుర్మయ్య పాల్గొన్నారు.

జూరాల ప్రాజెక్టు వద్ద జోరుగా మద్యం అమ్మకాలు


బీరు సీసాలను విక్రయిస్తున్న మహిళ

అమరచింత: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎడమ కాల్వ సమీపంలో ఉన్న చేప వంటకాల దుకాణాల వద్ద మద్యం విక్రయా లు జోరుగా కొనసాగుతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. జూరాల ప్రాజెక్టుకు నిత్యం వరద నీరు భారీగా వచ్చి చేరుకొంటున్న సందర్భంలో వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా పర్యాటకులు జూరాల జల దృశ్యాలను చూడటానికి నిత్యం వస్తున్నారు. ఎడమ కాల్వ వద్ద రుచికరమైన చేప వంటకాలు దొరుకుతుండటంతో అక్కడే మద్యం దొరుకుతుండటంతో వీటిని అధిక ధరలకైన కొనుగోలు చేసి చేప వంటకాలతో తీసుకొంటున్నారు. సమీపంలో ఎడమ కాల్వ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నిషా మత్తులో కొంతమంది ఆకతాయిలు కాల్వలో స్నానం కోసం దూకేయత్నం చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. గతంలో ఇలాంటి సాహసాలు చేస్తూ ముగ్గురు యువకులు కాల్వ నీటిలో కొట్టుకుపోయి మృతి చెందారు. ఇలాంటి ఘటనలు కాకుండా ఎక్సైజ్ పోలీసులు చేప వంటకాల సమీపంలో మందు సీసాలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు సరికాదు: బీజేపీ


శ్రీరంగాపూర్ నిరసనలో పాల్గొన్న నాయకులు


ఖిల్లాఘనపురంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

వనపర్తి రూరల్: కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ పీఎం నరేంద్రమోదీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఖండిస్తూ ఆదివారం మండలపార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీరంగాపురంలో అంబేడ్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, రాజు, మధునాయుడు, మేకల రాములుయాదవ్, రాము, చరణ్‌నాయుడు, ఉపేందర్, శివయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: పీఎం నరేంద్రమోదీ తల్లిని కించపరుస్తు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం బీజేపీ నాయకులు నిరసన చేశారు. మండల అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడ్ ఆధ్యక్షతన జిల్లా కార్యదర్శి రాంరెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆశన్నలతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి బస్టాండ్‌లో రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు దశరథ్, గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రవీంద్రాచారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం


సమస్యలపై ఆరా తీస్తున్న బాల్యానాయక్

పాన్‌గల్: మండలంలోని ఆయాగ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుంటే సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని పార్టీ మండల కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. సమస్యల గుర్తింపులో భాగంగా ఆదివారం మండలంలోని కిష్టాపూర్‌తండాలో ఆయన పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 18వ తేదీ నుంచి స్థానిక సమస్యలపై చేపట్టిన సర్వే ముగిసిందన్నారు. తండాల్లో పారిశుధ్యం సమస్యలు వచ్చాయని పార్టీ ఆధ్వర్యంలో చర్చించి పరిష్కారంపై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదినం


పాన్‌గల్‌లో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

పాన్‌గల్: మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యకక్రమంలో పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు చంద్రశేఖర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు వీరసాగర్, అడ్వకేట్ రవికుమార్, రాజేశ్వర్‌రెడ్డి, తిలకేశ్వర్‌గౌడ్, సుధాకర్‌యాదవ్, దామోదర్‌రెడ్డి, దశరథనాయుడు, పాల్గొన్నారు.

చిన్నంబావి: మండలంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి జన్మదినాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో మాజీఎంపీపీ సోమేశ్వరమ్మ, గోవిందు శ్రీధర్‌రెడ్డి కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీమండల అధ్యక్షుడు ఈదన్నయాదవ్, మధు, శివారెడ్డి, తిరుపాల్ నాయుడు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో తల్లిదండ్రులు, కరాటే మాస్టర్లు

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో 'గాడ్స్ ఆఫ్ వారియర్స్ షోటోకాన్ కరాటే అకాడమీ' ఆధ్వర్యంలో ఆదివారం బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష లు నిర్వహించినట్లు క్లబ్ ఫౌండర్ అ బ్దుల్‌నబీ తెలిపారు. మొత్తం 41మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచి బెల్టులు, సర్టిఫికెట్లు సాధించారు. కార్యక్రమంలో సుధీర్‌రెడ్డి, రాంప్రసాద్, చందు, ఆంజనేయులు, ఎం.లక్ష్మీకాంత్‌యాదవ్, పి.రాములు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు


జిల్లా కేంద్రంలో విద్యానగర్ కాలనీలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎస్పీ రావుల గిరిధర్ దంపతులు


వనపర్తిలో గణనాథుడిని దర్శించుకుంటున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

ఐదు రోజుల పాటు వినాయక మండపాల్లో పూజలందుకున్న గణనాథుల నిమజ్జనం ఆదివారం రాత్రి వనపర్తిలో ఘనంగా జరిగింది. రాత్రి 8గంటల నుంచి పొద్దుపోయేంత వరకు నిమజ్జనానికి తరలించారు. చిన్నా,పెద్ద తేడా లేకుండా డప్పుల మోత, సౌండ్ స్పీకర్‌ల పాటలతో చిందులేస్తూ నిమజ్జనానికి తరలివెళ్లారు. చిన్న వినాయకులు అమ్మచెరువు, తాళ్ల చెరువులో నల్లచెరువులో నిమజ్జనం చేశారు. సోమవారం తెల్లవారుజాము వరకు 20కిపైగా గణనాథులు గంగమ్మ వడికి చేరినట్లు వెల్లడించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సాయినగర్, బిజయ్యనగర్ కాలనీలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గట్టుయాదవ్, బీఆర్ఎస్ నాయకులు కె.మాణిక్యం, మాధవరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సునిల్ వాల్మీకి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, క్రాంతి, కార్తీక్, బాలపీరు, సుకుమార్, నాగరాజు పాల్గొన్నారు.

పూజలు నిర్వహించిన ఎస్పీ

జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో వినాయక మండపంలో ఆదివారం పూజ కార్యక్రమానికి ఎస్పీ రావుల గిరిధర్ సతీసమేతంగా పాల్గొని పూజలు చేశారు. ఎస్పీ సతీమణి రాష్ట్ర బాలల పరిరక్షణ సమితి సభ్యురాలు బండి అపర్ణ, నిర్వాహకులు కాలనీ వాసులు, ఎస్పీ సీసీ మధు, సూరా రవీందర్, పురుషోత్తంశెట్టి, నరేంద్రచారి, భాస్కర్ నాయక్, గట్టయ్య, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, రవికుమార్‌రెడ్డి, వెంకట్‌స్వామి, రామకృష్ణ, కాలనీ మహిళలు అశ్విని, ప్రసన్న, మంజుల, పల్లవి, నేహా, మానస, లలిత, సరస్వతి పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


నల్ల చెరువులో క్రెయిన్ సాయంతో గణనాథుడి నిమజ్జనం


పాన్‌గల్‌లో సంప్రదాయ పద్ధతిలో నిమజ్జనానికి తరలిస్తున్న విశ్వబ్రహ్మణ కాలనీవాసులు


వనపర్తిలో నిమజ్జనానికి తరలిన గణనాథుడు


వీపనగండ్ల :గోవర్ధనగిరిలో..


పెద్దమందడి మండలం జంగమాయపల్లిలో


వనపర్తిలో చిందులేస్తున్న మహిళలు, చిన్నారులు


ఉట్టికొడుతున్న మాజీచైర్‌పర్సన్ గాయత్రి


అమరచింత : నందిమళ్లలో వినాయకుడి వద్ద ఎస్‌ఐ


ఆత్మకూర్‌లోని భజనలు చేస్తున్న భక్తులు